తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 225 ఆదివారం 05 - 01 - 2025 పేజీలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in


# భూమి లేకపోయిన రైతు భరోసా..



హైదరాబాద్: రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. సంక్రాంత్రి నుంచి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..



హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సంక్రాంతి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు 2లో

## ఈ కొత్త వైరస్ ఊరిపితిత్తులపై దాడి చేస్తుందా..?



కిక్కిరిసిన ఆస్పత్రులు.. కిటకిటలాడుతున్న పిల్లల వార్డులు.. అత్యవసర విభాగంలో వృద్ధుల ఆర్తనాదాలు. ఇది చైనాలోని పరిస్థితి. ఆడ్రాగన్ కంట్రీ నోరు విప్పడంలేదు కానీ..సిట్యువేషన్ కొవిడ్– 2లో

## కేసీఆర్ జపం లేకుండా రేవంత్ ఉండలేరు..



సిరిసిల్ల, జనవరి 4: కాంగ్రెస్ హామీలపై మరోసారి ఫైర్ అయ్యారు మాజీ మంత్రి కేటీఆర్ (%ఖీశీతీఎవతీ వీఱఅఱర్‌వతీ ఖు=%). ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇప్పుడు చేతులెత్తేస్తున్నారంటూ మండిపడ్డారు. తులం బంగారం, రైతు భరోసా, ఏకకాలంలో రుణమాఫీ ఏమయ్యాయని ప్రశ్నించారు. శనివారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో అడ్డగోలు, పనికిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేస్తున్నారని విమర్శించారు. తులం బంగారం ఇవ్వడానికి బంగారం దొరుకుతలేదా అంటూ ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అలాగే ఏక కాలంలో రుణమాఫీ ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులు ప్రమాణ పత్రం ఎందుకు రాసివ్వాలని అడిగారు. రెండో పంటకు రైతు భరోసా ఇస్తారా లేదా అని వరుస ప్రశ్నలు సంధించారు. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మమ్మల్ని ప్రశ్నించిన రేవంత్.. కనీసం రెండో పంటకు ఇవ్వడం లేదని వ్యాఖ్యలు చేశారు. "నువ్వు చీఫ్ మినిస్టర్ వా.. కటింగ్ మాస్టర్ వా" అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జపం లేకుండా రేవంత్ ఉండలేరంటూ సెటైర్ విసిరారు. రేవంత్ రెడ్డి అబద్దాల కోరు అని.. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణకు గుండు సున్నా తెచ్చారని కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం..



హైదరాబాద్, జనవరి 4: హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2లో

## ఇక చైనా మాంజా అమ్మితే జైలుకే..



రెండు రోజుల్లో ఏడు మంది పీకల్ని కోసిన చైనా మాంజా విషయాన్ని టీవీ9 ప్రధానంగా టేకప్ చేసింది. చైనా మాంజాపై నిషేధం ఉన్న విచ్చలవిడిగా జరుగుతున్న అమ్మకాలను ఎండగట్టింది. చైనా మాంజా ఏడు మంది ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం తెచ్చిందో సవివరంగా చూపించింది. దాని ఫలితంగా అధికారులు కదిలారు.పతంగులకు, మాంజాల హెూల్‌సేల్ విక్రయాలకు కేరాఫ్‌గా ఉన్న అఫ్జల్‌గంజ్, మంగళ్‌హాట్, ఓల్డ్‌సిటీలోని ఇతర ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించారు. పదిలక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. గాజుపూత, కెమికల్స్ ఉండే చైనా మాంజా అమ్మవద్దని నిబంధనలు ఉన్నా ఎందుకు విక్రయిస్తున్నారంటూ కేసులు పెట్టారు. ఇందులో భాగంగా 15 మందిని అరెస్ట్ కూడా చేశారు పోలీసులు. పతంగులు కాగితంతోనే చేస్తారు కావచ్చు. కానీ దాన్ని ఎగరేసే దారం విషయంలో మాత్రం చాలామంది చైనామాంజాను వాడుతున్నారు. దానికి ఉన్న గాజుపూత, కెమికల్ పూతలతో అవి షార్ప్‌గా మారతాయి. ఎంత షార్ప్ అంటే.. వేగంగా బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మెడకు ఆ మాంజా తగిలిందీ అంటే.. అంతే సంగతులు. పీక తెగుతుంది. ఈ చైనా మాంజా కారణంగా ప్రతి సంక్రాంతి సమయంలో ఎంతో 2లో

## కొంతమంది తెలుగు భాషను చిన్నచూపు చూస్తున్నారు:



హైదరాబాద్: హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు రెండో రోజూ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ మహాసభలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి శుక్రవారం ప్రారంభించగా.. తెలుగు ప్రముఖులు, సినిమా కళాకారులు, సాహితీవేత్తలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకూ హైదరాబాద్ వేదికగా మహాసభలు జరగనున్నాయి. నేడు జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రపంచ తెలుగు సమాఖ్య సందర్భంగా వచ్చిన తెలుగువారి అందరికీ శుభాకాంక్షలు. తెలుగు భాష అత్యంత ప్రాచీన భాష. ఈ భాష గొప్పతనం ప్రపంచ దేశాలకు తెలిసేలా తేటతేట తెలుగులా.. తెల్లవారి వెలుగులా అని పాడుతాం. తెలుగులో ప్రతి పదానికి ఒక అర్థం ఉంటుంది. ప్రపంచంలో అత్యంత మధురమైన భాష తెలుగు. దేశ భాషలందు తెలుగు లెస్స అని కృష్ణ దేవరాయలు ఊరికే అనలేదు. ప్రాచీన తెలుగు సాహిత్యానికి కేంద్రం ఎనలేని గౌరవం ఇచ్చింది. తెలుగు భాషను ఎంతో మంది మహానుభావులు కొంతపుంతలు తొక్కించారు. నిజాం కాలంలో మన భాష అణగదొక్కబడింది. అప్పట్లో ఆంధ్ర మహాసభలు నిర్వహించి నిర్బంధాలను దాటారు. కొంతమంది తెలుగు భాషను చిన్న చూపు చూస్తున్నారని" అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటితం చేసి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టి చేయడమే ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముఖ్య ఉద్దేశం. అలా పరిపుష్టి చేసిన వారసత్వ సంపదను నేటి, భావితరాలకు అందించడమే ఈ సమావేశాల ప్రధాన లక్ష్యం. ఈ మహాసభల్లో పాల్గొన్న వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్దఎత్తున చర్చలు, సమాలోచనలు, కళా 2లో

## ఫార్ములా–ఈ రేస్ కేసులో దూకుడు..



కమ్ముకొస్తున్న ఈ–రేసు కేసు.. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎటూ కదలనివ్వకుండా చెక్ పెట్టేస్తోంది. ఒకవైపు నుంచి ఏసీబీ.. మరోవైపు నుంచి ఈడీ తరుముకొస్తున్నాయి. అరెస్టుకు అరడుగు దూరంలో నిలబడ్డారా అనే సందేహాల నడుమ మొన్న క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు కాస్త రిలీఫ్ ఇవ్వగా%ౌ% తాజాగా విచారణకు రావాలంటూ ఏసీబీ నోటీసులివ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. ఆ మర్నాడే ఈడీ విచారణ ఉండనే ఉంది. దీంతో ఇప్పుడందరి చూపు ఫార్ములా ఈ– 2లో

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..

చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలను కేబినెట్ ఆమోదించింది. ములుగు గ్రామపంచాయతీని ములుగు మున్సిపాలిటీగా మారుస్తూ కేబినెట్ ఆమోదించింది.

# హైడ్రా మరో కీలక నిర్ణయం..

సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది.

# ఇక చైనా మాంజా అమ్మితే జైలుకే..

మంది చనిపోతున్నారు. తీవ్రంగా గాయపడిన వారు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ మాంజాతో పతంగులు ఎగురవేసే వారికి కూడా అనేక గాయాలవుతున్నాయి. అయినా మార్కెట్‌లో మాత్రం చైనా మాంజా విక్రయానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ఈ వారంలోనే హైదరాబాద్‌లో ఇలాంటివి మూడు నాలుగు చోట్ల ప్రమాదాలు జరిగాయి. ఇక పతంగుల సీజన్‌లో అయితే వందలాది పక్షులు ఈ మాంజాకు బలవుతున్నాయి. అందుకే చైనా మాంజాపై కోర్టులు, ప్రభుత్వాలు నిషేధం విధించాయి. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని వ్యాపారస్తులను హెచ్చరించారు. కైట్స్ షాప్ నిర్వాహకులు పోలీసుల హెచ్చరికలను పట్టించుకోని పక్షంలో జైలుపాలు అవ్వాల్సిన పరిస్థితులు కూడా ఉంటాయని సూచించారు. ఇందుకు ప్రజలు కూడా పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రజలే దీన్ని ఒక బాధ్యతగా వహించి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. అంతేకాకుండా, ఇంట్లో పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. దాంతో పాటు చైనా మాంజా విక్రయాలను అరికట్టేలా చర్యలపై టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు వివరించారు. సంక్రాంతి పండుగ సమయంలో చైనా మాంజా గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కొంతమంది తెలుగు భాషను చిన్నచూపు చూస్తున్నారు:

ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు సైతం హాజరవుతున్నారు. ఈ మహాసభల్లో సమాఖ్య అనుబంధ సంస్థల ప్రతినిధుల సమావేశం, వాణిజ్యం, పారిశ్రామికవేత్తల సదస్సులు నిర్వహిస్తున్నారు. 10 మందికి బిజినెస్ అచీవర్స్ పురస్కారాలు, కంపెనీల ద్వారా సేవా-దాతృత్వ కార్యక్రమాలు చేస్తున్న వారికి సీఎస్ఆర్ పురస్కారాలు ఇస్తున్నారు. ఈసారి కొత్తగా తెలుగు ఏంజెల్స్ అనే కార్యక్రమంలో భాగంగా తెలుగువారి స్టార్టప్ కంపెనీలను సైతం పరిచయం చేశారు.

# జాతీయ క్రీడాకారుడు రోహిత్ ను అభినందించిన మల్లిబాబు యాదవ్




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచినందుకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందినించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికో ల్లాసము , ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్ఫూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు బద్దల శేఖర్ రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటయ్య, రాయల నాగ శంకర్, అంబడిపూడి వెంకటేశ్వర్లు,సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, మల్లికార్జున్ తిరపయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# ఈ కొత్త వైరస్ ఊరిపితిత్తులపై దాడి చేస్తుందా..?

19కన్నా భీకరంగా ఉంది. పరిస్థితి లైట్‌తీసుకుంటే..ఐదేళ్ల కిందట పరిణామాలకు మించి ఉంటుందన్న ఆందోళన ప్రపంచదేశాల్లో మొదలైంది. రోజుకు 2వేలమంది నుంచి 3వేలమంది పిల్లలు ఆసుపత్రిలో చేరుతున్నారట. అత్యవసరవిభాగాలన్నీ నిండిపోయాయట. చైనాలోని వైరస్ బాధితులే సోషల్ మీడియాలో వాపోతున్న పరిస్థితి.శీతాకాలం అంటే అంటువ్యాధులు త్వరగా అంటుకునే కాలం. సాధారణంగా ఈకాలంలో జలుబు, జ్వరం, దగ్గు, పలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావడం కామన్. కాన్నీ సాధారణ జ్వరం అనుకుని అశ్రద్ధ చేస్తే ప్రాణాంతకమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. %ఎవ్పీూఎ%వైరస్ లక్షణాలు కూడా ఇంచుముంచు కరోనా లక్షణాలే. జలుబు, జ్వరం, దగ్గు , మూక్కుకారడం, పూడుకుపోవడం జరుగుతుంది. వైరస్ సోకినవారిలో కూడాఇవే లక్షణాలు కనిపిస్తాయి. ప్రస్తుతం చైనాలో పిల్లలు, వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతోంది. మైక్రోప్లాస్మా న్యుమోనియా, ఇన్‌ఫ్లుఎంజా %ూా% వంటి అనేక అంటువ్యాధులతో అక్కడి ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఇమ్యూనిటీ సిస్టమ్ తక్కువగా ఉన్న పిల్లలు, వృద్ధులపై %ఎవ్పీూఎ% వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం బీజింగ్, తింజిన్, హెబీ, షాంగ్జిలో ఎక్కువకేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎన్నికేసులు నమోదయ్యాయో చైనా డేటా రిలీజ్ చేయలేదు. కానీ అంత డేంజర్ సిట్యువేషన్ లేదని మాత్రం చెబుతోంది. కొవిడ్ తొలినాళ్లలో కూడా ఇవేమాటలతో ప్రపంచాన్ని చైనా మభ్యపెట్టింది. దాని పర్యావసానం ఏమైందో చూశాం..అందుకే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండటం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఫార్ములా-ఈ రేస్ కేసులో దూకుడు..

రేస్ కేసు వైపే. మరి కేటీఆర్ విచారణకు హాజరవుతారా%ౌ%? ఆయన లీగల్ టీమ్ ఏమంటోంది%ౌ%? అన్నది ఇప్పుడు హట్‌టాపిక్‌గా మారింది.తెలంగాణలో ఫార్ములా ఈ-రేస్ కేసు సెన్సేషన్ క్రియేట్ చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చుట్టూ ఎంక్వైరీలు మోహరిస్తున్నాయి. ఓవైపు ఏసీబీ.. మరోవైపు ఈడీ దూకుడుమీదున్నాయి. విచారణ గడువులు దూసుకొస్తున్నాయి. ఒక్కరోజు వ్యవధిలోనే ఏసీబీ, ఈడీ విచారణకు రావాలంటూ నోటీసులివ్వడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులతో కేటీఆర్ ఫ్యూచర్‌పై సస్పెన్స్ కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది.తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మొన్ననే వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసింది తెలంగాణ హైకోర్టు. ఇంతలోనే కేటీఆర్‌ను ఏ1గా చేర్చిన ఏసీబీ%ౌ% విచారణకు రావాలంటూ లేటెస్ట్‌గా నోటీసులివ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈనెల ఆరో తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు రావాలంటూ నోటీసుల్లో పేర్కొంది.ప్రాథమిక విచారణ జరపకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమన్న కేటీఆర్ వాదన కూడా అర్థరహితమంటోంది ఏసీబీ. ఫార్ములా-ఈ కేసు వెనుక రాజకీయ కక్షసాధింపులున్నాయన్న ఆరోపణల్ని కూడా కొట్టిపారేస్తోంది. అటు.. కేటీఆర్‌పై ఫిర్యాదు చేసిన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి వాంగ్మూలం తీసుకుని సిద్ధంగా ఉంచుకుంది ఏసీబీ. విచారణకు సంబంధించిన క్వశ్చనరీని సిద్ధం చేస్తోంది.ఇటు ఈడీ కూడా కాచుకు కూర్చింది. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ని ఆధారంగా చేసుకుని.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేటీఆర్‌కు ఇప్పటికే నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఈనెల 7న అంటే%ౌ% ఏసీబీ విచారణకు పిలిచిన తర్వాత రోజే ఈడీ విచారణకు కేటీఆర్ హాజరుకావాల్సి ఉంటుంది. మరోవైపు ఇదే కేసులో జనవరి 2న ఐఏఎస్ అధికారి అరవింద్, జనవరి 3న %ఎణహీూ% రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ %దీూచీ% రెడ్డి ఈడీ విచారణకు హాజరవ్వాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు వారు గైర్హాజరయ్యారు. గడువు కావాలని కోరారు. దీంతో కేటీఆర్ విచారణ మర్నాడు బీఎల్ఎన్ రెడ్డిని, ఆ తర్వాతి రోజు అర్వింద్‌కుమార్‌ను విచారించనున్నారు ఈడీ అధికారులు.మొత్తంగా%ౌ% ఓవైపు ఏసీబీ విచారణ ఇలా స్పీడందుకోగానే.. ఈడీ కూడా సిద్ధమంటోంది. జనవరి 6న ఏసీబీ విచారణకు%ౌ% ఆ తర్వాతి రోజున ఈడీ విచారణకు కేటీఆర్ హాజరుకావాల్సి ఉంది. మరి కేటీఆర్ విచారణకు హాజరవుతారా%ౌ%? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అసలు కేసునే కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ వేసిన నేపథ్యంలో%ౌ% ఆ రిజల్ట్ వచ్చాకే విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్ లీగల్ టీమ్ చెబుతున్నట్లు పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. మరి చూడాలి ఏం జరుగుతుందో..!

# భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ గా వై చంద్రశేఖర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
భద్రాచలం ఐ టి డి ఏ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ గా వై. చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. చీఫ్ ఇంజనీర్ కార్యాలయము హైదరాబాదులో డి ఈ గా విధులు నిర్వహిస్తూ చీఫ్ ఇంజనీర్ హైదరాబాద్ వారి అను ఉత్తర్వుల అనుసరించి, భద్రాచలం ఐటీడీఏ ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు 1984 సంవత్సరంలో డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయము పాల్వంచలో పర్యవేక్షకుడిగా ఉద్యోగంలో చేరానని, 1989 లో పదోన్నతి పొంది ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో పనిచేశానని, 1991 సంవత్సరం నుండి 2009 వరకు వరంగల్, భద్రాచలం, ఏటూరు నాగారం డివిజన్లో పనిచేసి 2014 సంవత్సరంలో పదోన్నతి పై హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయములో పనిచేస్తూ జనవరి 2025 లో భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయానికి ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ గా విధులలో చేరడం జరిగిందని అన్నారు. ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ గా వీధులలో చేరిన వై చంద్రశేఖర్ ను కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. నా యొక్క విధి నిర్వహణను బాధ్యతగా గిరిజనుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని, అందుకు ఇంజనీరింగ్



విభాగం డీఈలు, ఏ ఈ లు ,సిబ్బంది తనకు సహకరించలని ఆయన తెలుపుతూ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# జిసిసి కార్మికులసమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం




- **సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు**
- **4వ రోజు సమ్మెను ప్రారంభించిన ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
జిసిసి కార్మికులు సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు పట్టణ నాయకులు బండారు శరత్ బాబు హెచ్చరించారు. నాలుగో రోజు సమ్మె శిబిరాన్ని ప్రముఖ వ్యాపారవేత్త లయన్ పల్లంటి దేశప్ప పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ జిసిసి కార్మికుల ఎగుమతులు దిగుమతులు రేకులకు సంబంధించిన ఒప్పందాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజన సహకార సంస్థ ద్వారా సివిల్ సప్లై అందించు ధాన్యం అన్ని రేషన్ షాపులకు చేరవేసే కార్మికులకు చెల్లించాల్సిన ఎగుమతి దిగుమతి రేట్లు ఒప్పందం ప్రకారం ఇవ్వకుండా అధికారులు వేన వీసాలు లెక్కపెడుతున్నారని విమర్శించారు. తక్షణమే జిసిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని, జీసీసి కార్మికుల సమ్మెకు మద్దతుగా అన్ని రంగాల కార్మికులను కూడగడతామని హెచ్చరించారు. ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప సమ్మెను ప్రారంభించి కార్మికులకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి నకిరేకంటి నాగరాజులు పాల్గొనగా, జిసిసి కార్మికులు ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య, పాండు, మోహన్, రవి, వీర్రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: పొట్లపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ప్రజల యొక్క భద్రతే మా లక్ష్యం.-అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.

## - మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు.






**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో రోడ్డు నిబంధనలపై హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపినట్లు అయితే ప్రమాదం జరిగే కష్టాలను కళ్ళకు కట్టినట్లు వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రోడ్డుపైనకు రావద్దని. కాగితాలు లేని నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం ప్రమాదకరమని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ ఎవరు మాట్లాడకూడదని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడడం అత్యవసరమైతే వాహనాన్ని రోడ్డు పక్కకు నిలుపుకొని ఫోన్ మాట్లాడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. నిబంధనలు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజూ పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై రాజేష్, ఏఎస్సై తుక్కయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు. ఎస్సై రాజేష్.



**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
మండల కేంద్రమైన టేక్మాల్ లో శనివారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే చర్యలు తప్పవని అన్నారు. వాహనదారులు సరైనా నెంబర్ ప్లేట్, సరైనా ధ్రువపత్రాలు లేని పక్షంలో వాహనాలను సిజ్ చేస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తుక్కయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# డ్రగ్స్ పై పోరాటంలో మత గురువుల ముందడుగు

## ధార్మిక జనమోర్చా సమావేశం




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నేటి యువతరం మద్యం, మాదకద్రవ్యాల మత్తులో జోగుతోంది. మత్తు పదార్థాలను నివారించాల్సిన బాధ్యత మత గురువులపై ఉందని, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మత గురువులంతా ముక్తకంఠంతో తీర్మానించారు. తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటోంది. యువతరాన్ని నిర్వీర్యం చేస్తున్న మాదక ద్రవ్యాల ముప్పును అరికట్టడంలో మత గురువులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పలువురు మత గురువులు పిలుపునిచ్చారు. లకడీకాపూల్ లోని హెూటల్ అశోకాలో ధార్మిక జనమోర్చా ఆధ్వర్యంలో 'మాదక ద్రవ్యాల ముప్పును అరికట్టడంలో మత గురువుల పాత్ర' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. తామంతా ఏకమై నైతిక విలువలను కాపాడేందుకు మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి నడుంబిగించాలని వారంతా పిలుపునిచ్చారు. ధార్మిక జనమోర్చా నేషనల్ కన్వీనర్ డా.సలీమ్ ఇంజనీర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సలీమ్ ఇంజనీర్ మాట్లాడుతూ.. సామాజిక జాడ్యాలను నిర్మూలించేందుకు అన్ని మతాల గురువులు ఒకేవేదికమీదకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పిల్లల్ని చిన్ననాటి నుంచే ధార్మిక చింతనతో, నైతిక విలువలతో పెంచాలన్నారు. నేటి యువతరానికి డ్రగ్స్ తీవ్ర సవాలుగా మారిందన్నారు. చిలుకూరి బాలాజీ టెంబపుల్ పండితులు లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ పిల్లలకు బాల్యంనుంచే భక్తిని అలవర్చాలని, పెద్దయ్యాక వ్యసాలకు దూరంగా ఉంటారన్నారు. మద్యం, మత్తు గొలిపే మాదక ద్రవ్యాలను ప్రభుత్వాలు ఎందుకు నిషేధించడం లేదని ఆయన ప్రశ్నించారు. జమాఅతె ఇస్లామీహింద్ నాయకురాలు డాక్టర్ అస్రా మొహసినా మాట్లాడుతూ.. ధార్మిక గురువులు తమ ధార్మిక కలాపాలతో పాటు సామాజిక బాధ్యతకోసం సమయం కేటాయించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని, వారి సాధక బాధకాలు శ్రద్ధగా వినాలన్నారు. మన పిల్లలతో మనం స్నేహంగా మెలగకపోతే వారు వేరే ఫ్రండ్స్ ను వెతుక్కుంటారని, ఆ తరువాత జరిగే అనర్థాలకు చింతించాల్సిన దుస్థితి వస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. లింగాయత్ మఠ్ ప్రతినిధు ప్రభుదేవ స్వామిజీ మాట్లాడుతూ మన యువతరాన్ని వ్యసనాల బారిన కాపాడుకోవడం ధార్మిక పెద్దల కర్తవ్యమని అన్నారు. చర్చి ఫాదర్ అనంతయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి శరీర ఆత్మలో దేవుడుంటాడని, అలాంటి శరీరాన్ని మత్తులో జోగడం పాపమని అన్నారు. పిల్లలను చదువులతో పాటు ఆటల్లో ప్రోత్సహించాలని, ఎన్సీసీలో తర్ఫీదు ఇస్తే వ్యసనాల బారినుంచి తప్పించవచ్చని సందీప్ ఠాకూర్ అన్నారు. ధార్మిక జనమోర్చా స్టేట్ కన్వీనర్ ఆతిఫ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోజు రోజుకు మాదకద్రవ్యాల ముప్పు ఆందోళనకరంగా మారిందని అన్నారు.

పసిపిల్లలూ అడిక్ట్ అవుతున్నారు..

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల ముప్పు కాలేజీలతోపాటు స్కూళ్లకూ పాకిందని నార్కోటిక్ డీఎస్పీ సుబ్బిరామిరెడ్డి ఆందోళన వెలిబుచ్చారు. పిల్లలకు గంజాయి చాక్లెట్ల ద్వారా అలవాటు చేస్తున్నారని అన్నారు. ఒకప్పుడు 111 రకాల డ్రగ్స్ ఉండేవని ఇప్పుడు 250 రకాల డ్రగ్స్ అందుబాటులోకి వచ్చాయని ఆయన వివరించారు. పేరెంట్స్ తమ పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని, వారిపై నిఘా పెట్టాలని ఆయన అన్నారు. డ్రగ్స్ పోరాటంలో ప్రభుత్వంతోపాటు పేరెంట్స్, ఎన్జీవోలు, ధార్మిక సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో

# జి యస్ టీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఉల్లిబోయిన సైదులు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా జి యస్ టీ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ 2025 %డ% 2026 నూతన ప్రెసిడెంట్ గా చింతకాని మండలం, నామవరం గ్రామానికి చెందిన ఉల్లిబోయిన సైదులు ఏకగ్రీవంగా ఎన్నుక కాబడిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం సంఘం గౌరవ అధ్యక్షులు బూరుగుల దుర్గాప్రసాద్ రావు అధ్యక్షతన ఖమ్మం లో సి వి ఆర్ బ్యాంకట్ హాల్ నందు నిర్వాయించారు. ముఖ్య అతిధిగా జాయింట్ కమీషనర్(రాష్ట్ర పన్నులు) శ్రీ రావుల శశిదరా చారి, మరియు గౌరవ అతిధిగా తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ ఏ ఐ ఎఫ్ టీ పి (యస్ జెడ్) నగేష్ రంగి, ఖమ్మం అసోసియేషన్ ప్రస్తుత ప్రెసిడెంట్ రామకృష్ణ , ముఖ్య సలహాదారు కోటేశ్వరరావు మరియు తెలంగాణ రాష్ట్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.
జనరల్ సెక్రటరీ గా కొమ్మరాజు పవన్ కుమార్, కోశాధికారి గా గుద్దేటి రమేష్, వైస్ ప్రెసిడెంట్ గా ఉటుకూరు శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ గా చిలుకూరు శ్రీధర్ రెడ్డి, కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా వాసు, రామకృష్ణ, ఉపేందర్, సాయి సుధామోహన్, ఈశ్వరయ్య, ఖాజా, సురేష్ కుమార్ పదవి ప్రమాణ స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రెసిడెంట్ కప్పగంతుల రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపి భాద్యతలను అప్పగించారు కార్యక్రమంలో సంగ కార్య నిర్వాహక మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు.




# టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురా%శీ% రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని..అభయామిచ్చారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాక్సింగ్ రింగ్‌లో కాలు దువ్విన ఫ్రెంచ్ బుల్ డాగ్‌కు చుక్కలు చూపించిన పల్లెటూరి కోడిపుంజు..!

సంక్రాంతి అంటేనే తెలుగు వారు అతిపెద్ద పండుగల్లో ఒకటి..! మనకు ముందుగా గుర్తుకు వచ్చేది కోడి పందాలు.. కొన్ని ప్రాంతాల్లో ముందే పండగ వాతావరణం వచ్చింది. కోడి పందాలు జోరు కొనసాగుతోంది. మనం కోడి పందాలు చూస్తున్నాం కానీ.. ఇక్కడ కోడి పుంజు, కుక్క హెూరాహెూరీగా సై అంటే సై అంటూ తలపడ్డాయి.బాక్సింగ్ రింగ్ లో%ఔ%.కాలు దువ్విన ఫ్రెంచ్ బుల్ డాగ్ కు చుక్కలు చూపించింది. కిక్ బాక్సింగ్ అంటే తెలియని వారుండరు. బాక్సింగ్ రింగ్ లో ప్రత్యర్థికి చెమటలు పట్టించేలా పంచ్ ఇస్తే చాలు. దెబ్బకు ధమాల్ అవ్వాల్సిందే. అయితే రింగ్ లో కోడిపుంజుతో ఫ్రెంచ్ డాగ్ కాలు దువ్వి ఆఖరు నిమిషంలో ప్రత్యర్థి పంచ్ కు చెమటలు పట్టి ఊడాయించిన తీరు చూసి అందరూ నవ్వుకుంటున్నారు. ఇంతకు కిక్ బాక్సింగ్ ఎంటి..? అనుకుంటున్నారా.. తాజాగా ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటన చూస్తే మీకే అర్థమవుతుంది.

# పీఆర్టీయూ టీఎస్ నూతన 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
ధర్మసాగర్ మండలంలో పీఆర్టీయూ టీఎస్ నూతన 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల విద్యావనరుల కేంద్రం, ధర్మసాగర్ బాలికల హైస్కూల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు అనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి జాన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన ధర్మసాగర్ మండల విద్యాధికారి రాంధన్, వేలేరు మండల విద్యాధికారి చంద్రమౌళి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళి ప్రసంగిస్తూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి ఫలితాల్లో మండలం జిల్లాలో ప్రథమ స్థానం సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు.
మండల అధ్యక్షుడు అనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండి పనిచేస్తోందని, బకాయిల చెల్లింపుల విషయంలో కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు రఘోత్తం రెడ్డి, బండ రమేష్, కేశవ రెడ్డి, కుమారస్వామి, శర్మ, శ్రీకాంత్ రెడ్డి, నరేష్ కుమార్, తులసి, యమునశ్రీ, రమాదేవి, సరస్వతిదేవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు.

## రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి..
- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
- వసతి గృహాలలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి.
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్.







**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.
శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు సేఫ్టీ భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని మంత్రి అన్నారు.
భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే రోడ్డు ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు సేఫ్టీ భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా రవాణా శాఖ అధికారులు క్రియలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలను అధికారులు ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ వసతి గృహాలలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచామని, విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని మంత్రి అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత వార ఉత్సవాల ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశం అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా కలెక్టర్..ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతం చేయడానికి పటిష్ట ప్రణాళికల ద్వారా చర్య తీసుకుంటున్నామని. జిల్లాలో 33 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని ప్రమాదాల నివారణకు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు. కళాశాలలో యువతకు రోడ్డు ప్రమాదాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం డ్రింక్ అండ్ డ్రైవ్, అవగాహన లేమి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్ర మించడం ప్రమాదాలు జరుగుతాయని, ప్రమాదాల నియంత్రణకు జిల్లా పోలీసు యంత్రాంగంతో అనేగా అవగాహన కార్యక్రమాల ద్వారా తోడ్పాటు అందించి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని 2024 సంవత్సరంలో అధిక మొత్తంలో డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని అతి వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారినబడి ప్రాణాలు కోల్పోయి కుటుంబాల వీధిని పడే పరిస్థితి ఏర్పడుతున్నాయని రోడ్డు భద్రత మాసవత్సవంలో విస్తృతంగా పాల్గొని శాఖపరంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, టీజీ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, రెవిన్యూ, పోలీస్, రోడ్డు రవాణా,అధికారులతో పాటు మెదక్, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జింఖానా గ్రౌండ్ లో మహా ధర్నాకు సిద్ధం కావాలి

- సమగ్ర శిక్షా ఉద్యోగులకు అండగా ఉంటా.!!
- పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం జరగాలి
- సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్షలో డాక్టర్ కే ఏ పాల్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్లో 20వేల మంది ఉద్యోగులతో మహాధర్న నిర్వహిస్తానని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఖమ్మం కలెక్టరేట్ వద్ద గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నసమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చేసిన హామీ నిలుపుకోవాలని , చాలి చాలని వేతనాలతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి న్యాయం చేయకపోగా గత 25 రోజులుగా దీక్షలు చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం అవకాశవాది రాజకీయమని విమర్శించారు. వచ్చే పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ్ముడు రేవంత్ రెడ్డికి తను అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందని, రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధం కావాలని, గ్రూప్ ల వారిగా ఏర్పడి గ్రామంలో ఉన్న ప్రజలను ఐక్యం చేసి ప్రజాశాంతి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, గెలుపొందిన గ్రామంలో 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో తలపెట్టే మహా ధర్నా నిర్వహించి తమ తడాకా చూపిస్తామని హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మూడు రోజులు జైలు శిక్ష: ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషయల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి ( స్పెషల్ మొబైల్ కోర్టు) బి. నాగలక్ష్మి మూడు రోజులు జైలు శిక్ష విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ....మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన గొల్లగూడెం కు చెందిన లారీ డ్రైవర్ కు మూడు రోజులు శిక్ష విధించడంతో పాటు మరో నలుగురికి ఆరు వేల నుండి 2500/- వరకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతోందని, ఒక్కరి అజాగ్రత్త ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోందని అన్నారు. కొన్నిసార్లు మనం కరెక్టుగానే వెళ్తున్నా, అవతలి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తోందని, అయితే ఎక్కువ కేసుల్లో ప్రమాదాలకు మద్యం మత్తే కారణం అవుతున్నాయని అన్నారు. మందేసి రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
ఎడిటర్ : చొల్లేపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ, సీసీఎస్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం రాపర్తి నగర్ వద్ద వాహన తనిఖీల సందర్భంగా ఒక అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా, బంగారు, వెండి ఆభరణాలు కనుగొనబడినాయి. విచారణలో అతను మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నల్లగుండితండాకు చెందిన గుగులోత్ నవీన్ అని, వృత్తి ప్రైవేట్ ఉద్యోగం అని వెల్లడించాడు.

సమాచారం ప్రకారం, నవీన్ 2024 డిసెంబర్‌లో ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఎస్‌ఆర్సి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్ తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించాడు. అదే సంవత్సరం ఆగస్టులో కుషాయిగూడ ప్రాంతంలో ఒక స్కూటీ దొంగతనం చేసి, డిసెంబర్‌లో మేడ్చల్‌లో రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డాడు. అంతేకాదు, హన్మకొండలో కూడా ఓ ఇంట్లో చోరీ చేసినట్లు అంగీకరించాడు.

దీంతో పాటు, 2016 నుండి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, హైదరాబాద్ వంటి జిల్లాల్లో అనేక దొంగతనాలకు పాల్పడినట్లు అతను ఒప్పుకున్నాడు.
పోలీసులు అతని వద్ద నుంచి దొంగిలించిన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు,




పూజ సామాగ్రిని రికవరీ చేశారు. రికవరీ చేసిన మొత్తం వస్తువుల విలువ దాదాపు 18 లక్షలు ఉంటుందని తెలిపారు.
ఈ కేసు చేధనలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం టూ టౌన్ పోలీసులు, సీసీఎస్ ఏసీపీని పోలీస్ కమిషనర్ ప్రశంసించారు.

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త
- కూసుమంచి మండలంలో పర్యటించి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.

అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం (42) మంది లబ్ధిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం (64) మంది లబ్ధిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పేదలు కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేసామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రైతులు, యువకులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షులు సూరారం రాజు

## మాదిగలంతా తరలిరావాలి

## –మాదిగ కళ మండలి మండల కమిటీ ఎన్నిక



**తెలంగాణ ముచ్చట్లు :** అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిబ్రవరీ 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మాదిగ కళామండలి మండల కమిటీ ఏర్పాటుకొరకు సూర్యాపేట మాదిగ కళ మండలి జిల్లా అధ్యక్షులు ఎర్ర అందీప్ మాదిగ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చిప్పలపల్లి మల్లేష్ మాదిగ వంగూరి నరేష్ మాదిగ ఇంచార్జ్ లుగా హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో పలువురు మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ తలపెట్టిన ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి ఇంటినుండి మాదిగ బిడ్డ ఒక సైనికుడై తమ కళారుపాలను ప్రదర్శించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు మండల అధ్యక్షుడిగా బాలెంల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షుడిగా మేకల తరుణ్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా మందుల నవీన్ కుమార్ మాదిగ కార్యదర్శిగా బోడ యాదగిరి కోశాధికారిగా చిప్పలపల్లి తేజ సంయుక్త కార్యదర్శిగా ఊడుగు మల్లేష్ మాదిగ మిగతా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేయడం జరిగింది బాలెంల మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతం కోసం నా వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం.ఆర్.పి.ఎస్ అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ ఉపాధ్యక్షులు మందుల జానీ మాదిగ, జిల్లా రాకేష్,సీనియర్ నాయకులు దర్శనలా సతీష్ మాదిగ ఎడ్ల వెంకటయ్య మాదిగ,. బోనాల నరేందర్,గజ్జెల్లి కృష్ణ,చిప్పలపల్లి సుధాకర్ మాదిగ బుర్రు ప్రభాకర్ మాదిగ తీగల సైదులు ఊడుగు మారయ్య తదితరులు పాల్గొన్నారు

# జనవరి 11 నుంచి 17 వరకు టి.సి.సి. పరీక్షల నిర్వహణ......

## –జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జనవరి 11 నుంచి 17 వరకు డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ (టి.సి.సి.) కేటగిరీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష హాల్ టికెట్స్ పరీక్షకు కొద్దిరోజుల ముందు నుంచి వెబ్సైట్ నుంచి పొందాలని, అభ్యర్థులు తమ హాల్ టికెట్, పరీక్షల ఇతర వివరాలకు వెబ్ సైట్ %ఋఋ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.ఱఅ% ను చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వాహ్ చాయ్ : పొంగులేటి

## – ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# రిసా క్రియేషన్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణ....



**తెలంగాణ ముచ్చట్లు :**
ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ఎచ్ఐసిసి నోవాటల్ హెూటల్ లో ఘనంగా జరుగుతున్నాయి... నిన్న సాయంత్రం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హాజరై మహాసభలను ఉద్దేశించి ప్రశంగించారు..అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను సందర్శించిన అయన రిసా క్రియేషన్స్ అనే స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడం తో అయన సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ సారీస్,వేంకటగిరి పట్టు, చందేరి, బనారసి వీవర్స్ నుండి ప్రత్యేకంగా డిజైన్ చేసిన వాటి గురించి రిసా క్రియేషన్స్ ఫౌండర్ పూజ ను అడిగి తెలుసుకున్నారు.. ఎక్కడ నుండి తెస్తున్నారు? వీవర్స్ ను సపోర్ట్ చేస్తున్నార? అని అడగడం తో పాటు చిన్న వయసులో యంగ్ ఎంటర్ప్రెన్యూర్ గా బిజినెస్ స్టార్ట్ చేయడం మంచి పరిణామం అని ఆనందం వ్యక్తం చేసారు... సీఎం సతీమణి నారా భువనేశ్వరి కూడా రిసా క్రియేషన్స్ స్టాల్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల సారీస్ గురించి తెలుసుకున్నారు. తెలుగుదనం ఉట్టి పడేలా సారీస్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు... వీవర్స్ ను సపోర్ట్ చేసి వారికి ఉపాధి కల్పించడం గొప్ప సంకల్పమని ఆమె రిసా క్రియేషన్స్ ఫౌండర్ పూజ ను అభినందించారు..రిసా క్రియేషన్స్ ఇండియా లోనే కాకుండా విదేశాల్లో కూడా తమ సారీస్ లభిస్తాయని ఫౌండర్ పూజ తెలిపారు... దుబాయ్, అమెరికా లాంటి దేశాల్లో కూడా తమ బ్రాంచ్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**సామ్రాజ్యాల కోసం జరిగిన యుద్ధాలకైనా ముగింపు ఉందేమో కానీ కుటుంబం కోసం చేసే బాధ్యతల యుద్ధానికి ముగింపు ఉండదు..!!**

**-రాధికా ప్రియ**

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు.....

- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.

ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.

జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు.

అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

**లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ**



**తెలంగాణ ముచ్చట్లు :** భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని ద్వారా గ్రామ సభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి విధివిధానాలు ప్రకటించాలి ఎవరెవరికి ఎలా ఇస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించినా రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్ భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, బి.ఎస్.పి మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల అశోక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బగాని వెంకటేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారు పిలుపునిచ్చారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల్లో అందరం ముందు ఉంటామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కార్యదర్శి బొల్లెపల్లి కిషన్, నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని మురికివాడల నివాసితులకు డ్రీమ్ హౌస్‌లు..

ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం జహాన్ జుగ్గీ వహన్ మకాన్ పథకం కింద మురికివాడల నివాసితులకు తన ఇళ్లను బహుమతిగా ఇచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్స్‌లో నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోదీ ప్రారంభించి, వారి పేర్లతో ఉన్న ఇళ్ల తాళాలను లబ్ధిదారులకు అందజేశారు. పునరావాస ప్రాజెక్టు కింద ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డిడిఎ) ఈ ఫ్లాట్‌లను నిర్మించింది. ఢిల్లీలోని మురికివాడల నివాసితుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారికి సరైన సౌకర్యాలను అందించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 2025లో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దే వేగం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ ఏడాది పెను మార్పులతో పాటు కొత్త అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం దేశంలోని ప్రతి రంగం అభివృద్ధి చెందడమే కాకుండా ప్రపంచంలో భారతదేశ ప్రతిష్టను బలోపేతం చేస్తుందని రుజువు చేస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. ఢిల్లీలో జుగ్గీ వాహన్ అప్నా ఘర్ ప్రాజెక్టు కూడా అదే ఉద్దేశంతో కొత్త ప్రారంభమని అన్నారు.ఈ సందర్భంగా అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లిన ప్రధాని మోదీ ఫ్లాట్లను చూసి లబ్ధిదారులను కలిశారు. ఈ సందర్భంగా ఎల్‌జీ వినయ్‌కుమార్ సక్సేనా మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేపట్టిన ఈ కార్యక్రమం చారిత్రాత్మకమని అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఆధారాన్ని కల్పించారు. గతంలో కల్కాజీలో కూడా ప్రధాని మోదీ ఇలాంటి చొరవ తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. అశోక్ విహార్‌తో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాలకు కూడా ఈ పథకాన్ని విస్తరిస్తున్నట్లు ఎల్‌జీ తెలిపింది.





# మిమ్మల్ని ఇలా ముంచేస్తారు జాగ్రత్త

**తెలంగాణ ముచ్చట్లు :** సైబర్ క్రైమ్ కొత్త పుంతలు తొక్కుతోంది. ఎప్పుడు, ఎలా మోసపోతామో తెలియడం లేదు. ఎంత అప్రమత్తంగా ఉన్నా.. ఎక్కడో చోట బోల్తా పడుతూనే ఉన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్ కేసులు కుప్పలు తెప్పలుగా పెరిగిపోతున్నాయి. తాజాగా 'పిగ్ బుచరింగ్ స్కామ్' ట్రెండింగ్‌లో ఉంది. తేలికగా మోసపోయే వ్యక్తులను.. సైబర్ కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకుంటారు. అంటే పేదలు, నిరుద్యోగులు,గృహిణులు, స్టూడెంట్స్ అనమాట. నమ్మకం కలిగేలా మాట్లాడుతూ వారికి క్లోజ్ అవుతారు. క్రిప్టో లేదా ఇతర ఇన్వెస్ట్‌మెంట్స్ మెథడ్స్ చెబుతూ భవిష్యత్ అదరహో అంటూ వారిని స్లోగా డబ్బులు ఇన్వెస్ట్ చేసేలా పాచికలు వేస్తారు. ఆ తర్వాత ఆ నగదును మాయం చేస్తారు. ఈ మోసాలను పిగ్ బుచరింగ్ అని సైబర్ నిపుణులు చెబుతున్నారు. పందులను చంపే ముందు.. కసాయి.. వాటికి మంచి ఆహారం అందించే కోణంలో ఈ పదం పుట్టింది. ఈ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం శాఖ సూచించింది. ఈ మధ్యకాలంలో ఇలానే ప్రజలు ఎక్కువగా మోసపోతున్నారని తెలిపింది. ఇందుకోసం మోసగాళ్లు ఫేస్‌బుక్, గూగుల్ వేదికలను వాడుతున్నారని.. వెల్లడించింది. ఈ మోసాల నుంచి ప్రజలను రక్షించేందుకు.. హోంశాఖ తన ఆధ్వర్యంలోని.. ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్‌ను రంగంలోకి దింపింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# చదువులో రాణిస్తేనే ఉత్తమ అవకాశాలు



**తెలంగాణ ముచ్చట్లు :** చదువులో రాణిస్తేనే ఉత్తమ అవకాశాలు వస్తాయని కళాశాల ప్రిన్సిపా ఫోల్ తుకారం అన్నారు. నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి క్విజ్ పోటీల్లో అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం పొందిన సందర్భంగా అభినందన సభలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి పరిచయం కావాలంటే చదువు ఒకటే ఆధారమని ప్రతి విద్యార్థి చదువులో రాణిస్తే ఉన్నత జీవితానికి మారవచ్చని తెలిపారు. కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణం అని ఇదే స్ఫూర్తితో రాబోయే వార్షిక ఇంటర్మీడియట్ పరీక్షల్లోనూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వీరుని ప్రేరణగా తీసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే శ్రద్ధగా చదువుకోవాలని , చదువుల్లో రాణిస్తేనే ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నర్సింహారెడ్డి అధ్యాపకులు రవికుమార్ ,రవీందర్, గీతా, నరసింహులు, శ్రీకాంత్ ,ప్రవీణ్ జ్ఞానేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కడు రమణీయం.. శ్రీ వేంకటేశ్వర కల్యాణం..!



**తెలంగాణ ముచ్చట్లు :** బ్రాహ్మణపల్లి పరిణయ కన్వెన్షన్ హాల్ నందు శ్రీ రేణుక రాజా రాజేశ్వరి శక్తిపీఠం జగన్మాత సేవలో మొల్లూరి నవీన్ శర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పద్మావతి పరిణయ మహోత్సవ కార్యక్రమానికి లిబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ రేణుక రాజేశ్వరి శక్తిపీఠం నవీన్ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో పద్మావతి పరిణయ మహోత్సవ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం సభ్యులు రవీందర్ రెడ్డి,%ణతీ%. మల్లేశం,మధుసూదన్ రెడ్డి,పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం సెక్రటరీ పవన్ కుమార్ రెడ్డి,హర్ష మరియు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి టెర్మినల్ ఓపెనింగ్ కు సర్వం సిద్ధం..



**తెలంగాణ ముచ్చట్లు :** అన్ని పనులు పూర్తి చేసుకొనీ ప్రజలకి ఆదుబాటులోకి వచ్చేందుకు సిద్ధం అయింది చర్లపల్లి రైల్వే స్టేషన్.జంట నగరలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడ ద్వారా సేవలు అందిస్తున్నాయి. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్నరద్దీ,అవసరాలను తీర్చడానికి,సిటీ శివారు లో చర్లపల్లి రైల్వేస్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు రైల్వే అధికారులు. 430 కోట్ల రూపాయల తో విశాలంగా, ఆధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేశారు.పూర్తి గా ఎయిర్ పోర్ట్ తరాల లుక్ తో ఈ సోమవారం నుండి ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది కొత్త టెర్మినల్.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు ట్రాఫిక్ భారం తగ్గనుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి లో ఇప్పుడు 25 జతల రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. డిల్లి,మద్రాస్, కొలకత్తా,వైజాగ్ వైపు వెల్లె ట్రైన్ లు చర్ల పల్లి నుండి నడవనున్నాయి.ఇక ఈ కొత్త టెర్మినల్ రాక తో సికింద్రబాద్,నాంపల్లి,కాచిగూడ స్టేషన్ ల పై ఒత్తిడి తగ్గనుంది. ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది. కాగా ప్రధానిమోడీ వర్చువల్ గా ఈ చర్లపల్లి రైల్వే టర్మినల్ ను ప్రారంభిస్తారు. ఇదే సమయంలో చర్లపల్లిలో జరిగే ప్రారంభోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొంటారు.

# డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ముసాయిదా రిలీజ్..

**తెలంగాణ ముచ్చట్లు :** కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ కోసం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. ఆగస్ట్ 2023లో పార్లమెంట్‌లో ఈ చట్టం ఆమోదం పొందినప్పటికీ చాలా అంశాలు పెండింగ్ లో ఉన్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం %వీఎ+శీజ% పోర్టల్ ద్వారా డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ముసాయిదా నిబంధనలపై ప్రజాభిప్రాయాన్ని కోరింది. వ్యక్తులకు డేటా విశ్వసనీయత ద్వారా నోటీసు, సమ్మతి నిర్వాహకుని నమోదు, బాధ్యతలు, పిల్లల వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్ మొదలైన వాటితో సహా చట్టంలోని వివిధ నిబంధనలపై నియమాలు స్పష్టతను అందిస్తాయి. డేటా ప్రొటెక్షన్ బోర్డు ఏర్పాటు, ఛైర్‌పర్సన్, బోర్డులోని ఇతర సభ్యుల నియామకం, సేవా షరతులకు సంబంధించి కూడా నిబంధనలు స్పష్టత ఇవ్వాలని భావిస్తున్నారు. సంప్రదింపుల సమయంలో సమర్పించిన సమర్పణలు బహిర్గతం చేయని, నిబంధనలను ఖరారు చేసిన తర్వాత స్వీకరించబడిన అభిప్రాయాల సారాంశం మాత్రమే ప్రచురించబడుతుందని కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది.ప్రభుత్వం జారీ చేసిన %×ణ%లు లేదా డిజిటల్ లాకర్ల వంటి గుర్తింపు సేవలకు లింక్ చేయబడిన డిజిటల్ టోకెన్ల ద్వారా పిల్లల డేటాను ప్రాసెస్ చేసే ముందు తల్లిదండ్రుల సమ్మతిని ధృవీకరించే చర్యలను డేటా విశ్వసనీయులు తప్పనిసరిగా అమలు చేయాలని డ్రాఫ్ట్ నియమాలు చెబుతున్నాయి.ప్రతిపాదిత ముసాయిదా నిబంధనల ప్రకారం విద్యా సంస్థలు మరియు శిశు సంక్షేమ సంస్థలకు పిల్లల డేటా ప్రాసెసింగ్‌కు సంబంధించిన ఈ నిర్దిష్ట నిబంధనల నుండి ప్రభుత్వం మినహాయింపులను కూడా విస్తరింపజేస్తుంది.

కాన్సెంట్ మేనేజర్ ఫ్రేమ్‌వర్క్ : సమ్మతి మేనేజర్లు తప్పనిసరిగా డేటా ప్రొటెక్షన్ బోర్డ్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, కనీసం రూ. 12 కోట్ల నికర విలువ కలిగి ఉండాలని డ్రాఫ్ట్ రూల్స్ చెబుతున్నాయి.డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఏర్పాటుడేటా ప్రొటెక్షన్ బోర్డ్‌ను రెగ్యులేటరీ బాడీగా ఏర్పాటు చేయాలని కూడా నిబంధనలు ప్రతిపాదించాయి. ఇది రిమోట్ హియరింగ్‌లతో డిజిటల్ కార్యాలయంగా పని చేస్తుంది. ఉల్లంఘనలను విచారించడానికి, జరిమానాలను అమలు చేయడానికి మొదలైన వాటికి అధికారాలను కలిగి ఉంటుంది



# మృతుల కుటుంబాలకు 5 కోట్ల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి..

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ డిమాండ్..



**తెలంగాణ ముచ్చట్లు :** యాదగిరిగుట్ట మండలం పెద్దక%శీ%దుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోసివ్ కంపెనీలో భారీ పేలుడుతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు యాజమాన్యం వెంటనే 5 కోట్ల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మరియు గాయపడిన కార్మికులకు వెంటనే కోటి రూపాయల సహాయాన్ని అందించి మెరుగైన వైద్యం అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ కంపెనీ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

ఈరోజు ఉదయం 9:40 నిమిషాలకు 3వ బ్లాక్ లో రియాక్టర్ పేలడంతో యజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు 5 కోట్ల ఎక్స్రేసియా మరియు గాయపడిన కార్మికులకు కోటి రూపాయలు సహాయం అందించి మెరుగైన వైద్యం అందించాలని ఇమ్రాన్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# పెన్షనర్లకు అదిరిపోయే శుభవార్త..




**తెలంగాణ ముచ్చట్లు :** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) పెన్షనర్లకు శుభవార్త. ఇప్పుడు వారు ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకోవచ్చు. %జ్రూఖీూ% దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతీయ కార్యాలయాల్లో కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ (%జుూూూ%) అమలును పూర్తి చేసింది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. డిసెంబరు, 2024 నాటికి %జ్రూఖీూ ?%?మొత్తం 122 పెన్షన్ పంపిణీ ప్రాంతీయ కార్యాలయాలకు చెందిన 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు రూ. 1,570 కోట్ల పెన్షన్ పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది.ఈ మార్పు తర్వాత దేశంలోని ఏ బ్యాంకు నుంచి అయినా ఏ శాఖ నుంచి అయినా పెన్షనర్లు తమ పెన్షన్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చని కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా తెలిపారు. ఇప్పుడు ఈపీఎఫ్‌వో ??పెన్షనర్లు దేశంలోని ఏదైనా ప్రాంతీయ %జ్రూఖీూ ?%?కార్యాలయం నుండి తమ పెన్షన్‌ను ఉపసంహరించుకోవచ్చు. దేశంలోని మొత్తం 122 ప్రాంతీయ ఈపీఎఫ్‌వో ??కార్యాలయాల్లో ఈ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ అమలు చేసింది.%జుూూూ% వ్యవస్థ జనవరి 2025 నుండి పెన్షనర్ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారినప్పుడు లేదా అతని బ్యాంక్ లేదా బ్రాంచ్‌ను మార్చినప్పుడు కూడా పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌లను (%ూూూ%) ఒక కార్యాలయం నుండి మరొక కార్యాలయానికి బదిలీ చేయవలసిన అవసరం లేకుండా భారతదేశం అంతటా పెన్షన్ పొందవచ్చు. పదవీ విరమణ తర్వాత స్వగ్రామానికి వెళ్లే పెన్షన్‌దారులకు ఇది ఎంతో ఊరటనిస్తుంది.

కేంద్ర పెన్షన్ చెల్లింపువ్యవస్థ మొదటి పైలట్ ప్రాజెక్టు గత ఏడాది అక్టోబర్‌లో కర్నాల్, జమ్మూ- శ్రీనగర్ ప్రాంతీయ కార్యాలయాలలో 49,000 మందికి పైగా ఈపీఎస్ పెన్షనర్లకు సుమారు 11 కోట్ల రూపాయల పెన్షన్ పంపిణీ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రెండో ప్రయోగాన్ని నవంబర్‌లో 24 ప్రాంతీయ కార్యాలయాల్లో చేపట్టగా, 9.3 లక్షల మందికి పైగా పింఛనుదారులకు రూ.213 కోట్ల పెన్షన్‌ను పంపిణీ చేసినట్లు పేర్కొంది. పెన్షన్ సేవలను మెరుగుపరిచే దిశగా ఒక మైలురాయి అని, ఈపీఎఫ్‌వో ??డిసెంబర్‌లో ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ 1995 కింద కొత్త %జుూూూ% పూర్తి స్థాయి రోల్ అవుట్‌ను పూర్తి చేసిందని తెలిపింది. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ వ్యవస్థలో డీసెంట్రలైజ్డ్‌వ్యవస్థ ఉంది. దీని వల్ల ప్రస్తుతం ఈపీఎఫ్‌వో జోనల్, ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు చేసుకుంది. దీంతో పెన్షన్ ప్రారంభ సమయంలో పెన్షన్‌దారులు ధృవీకరణ కోసం సంబంధిత బ్రాంచ్‌లకు వెళ్లాల్సి ఉండేది. కొత్తగా తీసుకువచ్చిన ఈ పెన్షన్ విధానం వల్ల బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం ఉండదు. అంతేకాదు పెన్షన్ విడుదలైన వెంటనే ఖాతాలో జమ అవుతుంది.

# సినిమా



## యాక్షన్ సినిమాలంటే ఇష్టమా?



ఎప్పటిలాగే ఈ వారం కూడా ఓటీటీల్లో పలు సూపర్ హిట్ సినిమాలు, ఆసక్తికర వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వచ్చేశాయి. అయితే ఓ మలయాళ సినిమా మాత్రం ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా సడెన్ గా ఓటీటీలోకి వచ్చేసింది. అదే హకీమ్ షాజహాన్ నటించిన 'కడకన్'. ఇసుక మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో రివేంజ్ డ్రామాగా ఈ తెరకెక్కిన ఈ మూవీ గతేడాది మార్చిలో థియేటర్లలో విడుదలైంది. మలయాళ ఆడియెన్స్ ను బాగానే ఆకట్టుకుంది. ముఖ్యంగా యాక్షన్ ప్రియులు ఈ సినిమాకు ఫిదా అయిపోయారు. అయితే థియేటర్లలో విడుదలై సుమారు పదినెలల గడిచినా కడకన్ మూవీ ఓటీటీలోకి రాలేదు. అయితే శుక్రవారం (జనవరి 03) అర్ధరాత్రి నుంచి ఈ యాక్షన్ రివేంజ్ డ్రామా సడెన్ గా స్ట్రీమింగ్ కు వచ్చేసింది. అది కూడా ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే. కడకన్ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ సన్ నెక్ట్స్ సొంతం చేసుకుంది. అయితే ప్రస్తుతానికి కేవలం మలయాళంలోనే ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలోనే తెలుగులోనూ స్ట్రీమింగ్ కు వచ్చే అవకాశముంది. అయితే ప్రస్తుతం ఇంగ్లిష్ సబ్‌టైటిల్స్‌తో చూసే ఛాన్స్ ఉంది.

సాజిల్ మాంపాడ్ తెరకెక్కించిన కడకన్ సినిమాలో జాఫర్ ఇడుక్కి, హరిశ్రీ అశోకన్, నిర్మల్ పాలాజి, మణికందన్ ఆచారి, టీజీ రవి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. కాగా మన దేశంలోనే నాణ్యమైన ఇసుక కేరళలోని మల్లపురం ప్రాంతంలో దొరుకుతుంది. ఇదే క్రమంలో ఇసుక మాఫియా వల్ల ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన ప్రతీకార ఘటనలను తెరపై దర్శకుడు అద్భుతంగా చూపించాడు. స్నేహం, ప్రేమ, యాక్షన్ అంశాలను ఈ సినిమాలో చూపించారు డైరెక్టర్. మరి మీకు యాక్షన్ సినిమాలంటే ఇష్టమా? అయితే ఈ వీకెండలో కడకన్ సినిమా మీకు మంచి ఛాయిస్.



# ధూమపానం చేసేవారి లైఫ్ ఎంత తగ్గుతుందో తెలుసా?



ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని సిగరెట్ ప్యాకెట్లపై రాసి ఉండటం మనం తరచుగా చూస్తుంటాం. లేదా ఏదైనా సినిమా ప్రారంభమయ్యే ముందు కూడా దీనికి సంబంధించి ప్రకటన కూడా వస్తుంటుంది. సిగరెట్లు మీ జీవితంలోని క్షణాలను ఎలా నాశనం చేస్తాయో ఒక కొత్త అధ్యయనం నివేదించింది. సిగరెట్ తాగితే వెంటనే ఆపేయాలని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్ పరిశోధకులు వెల్లడించారు.కొత్త సంవత్సరంలో ధూమపానం మానేయాలని తీర్మానం చేయండి. ఎందుకంటే సిగరెట్లు నెమ్మదిగా జీవితాన్ని నాశనం చేస్తాయి. సగటున ఒక సిగరెట్ ఒక వ్యక్తి జీవితాన్ని 20 నిమిషాలు తగ్గిస్తుంది. ఒక వ్యక్తి రోజుకు 20 సిగరెట్లు తాగితే, మీ జీవితంలో 7 గంటలు తగ్గుతాయి. జర్నల్ ఆఫ్ అడిక్షన్‌లో ప్రచురించబడిన విశ్లేషణ ప్రకారం.. ఒక సిగరెట్ పురుషుడి జీవితాన్ని 17 నిమిషాలు, స్త్రీ జీవితాన్ని 22 నిమిషాలు తగ్గిస్తుందట. సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతింటాయి. అలాగే టీబీ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. చాలా సార్లు సిగరెట్లు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కూడా కారణమవుతాయి. పరిశోధన మద్యం, పొగాకుపై నిర్దిష్ట సమాచారాన్ని సేకరించిందినివేదికల ప్రకారం, సిగరెట్ తాగడం వల్ల 40 ఏళ్లు దాటలేని సిగరెట్ తాగేవారు చాలా మంది ఉన్నారు. ఈ నివేదిక ప్రకారం, ఒక వ్యక్తి ఏ వయసులోనైనా ధూమపానం మానేయవచ్చు. ఇది మరణానికి ఒక ఎస్కలేటర్. మీరు ఎంత త్వరగా మానేస్తే అంత ఎక్కువ కాలం జీవిస్తారని పరిశోధకులు చెబుతున్నారు.

ప్రతి సంవత్సరం 80,000 మంది మరణిస్తున్నారు

ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వల్ల మరణాల సంఖ్య పెరుగుతోంది. వయసు పెరిగే కొద్దీ రోగాల బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం 10 మందిలో 3 మంది సిగరెట్ కారణంగా మరణిస్తున్నారు. %ఖఖ% లోనే ధూమపానం వల్ల ప్రతి సంవత్సరం 80,000 మంది మరణిస్తున్నారు. ఇంగ్లండ్‌లో నాల్గవ వంతు క్యాన్సర్ మరణాలు సిగరెట్ కారణంగా సంభవిస్తున్నాయి. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, సిగరెట్ తాగే వ్యక్తి సాధారణ వ్యక్తి కంటే వేగంగా అనారోగ్యానికి గురవుతాడు. ఉదాహరణకు 60 ఏళ్ల వ్యక్తి సిగరెట్ తాగితే, అతని ఆరోగ్యం 70 ఏళ్ల వృద్ధుడితో సమానంగా ఉంటుంది.

# నేడే ఏథర్ 450 నయా వెర్షన్ రిలీజ్..



భారతదేశంలోని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ 2025 ఏథర్ 450 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను భారత మార్కెట్లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ బ్రాండ్ సీఈఓ, సహ-వ్యవస్థాపకుడు తరుణ్ మెహతా సోషల్ మీడియాలో ప్రకటించారు. శనివారం జరగనున్న ట్రాక్ అటాక్ ఈవెంట్‌లో ఈ ఈవీ ప్రారంభమవుతుందని ప్రకటించారు. ఏథర్ 450 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను భారతదేశంలో మొదటిసారిగా 2018లో విడుదల చేశారు. ఆ తర్వాత అంటే దాదాపు ఆరేళ్ల తర్వాత ఈ స్కూటర్‌కు అప్‌డేటెడ్ వెర్షన్‌ను రిలీజ్ చేస్తున్నారు. అయితే తరుణ్ మెహతా 2025 ఏథర్ 450 సిరీస్ పొందబోయే అప్‌డేట్‌ల గురించి కీలక విషయాలు చెప్పారు. ముఖ్యంగా ఈ స్కూటర్‌లో 'మ్యాజిక్ ట్విస్ట్' ఫీచర్‌ను జాబితాలో చేర్చింది. ఈ ఫీచర్ ఏథర్ 450 అపెక్స్‌లో ప్రవేశపెట్టారు. అలాగే ఏథర్ 450 అప్‌డేటెడ్ వెర్షన్‌లో బ్రేకింగ్ కోసం థొరెటల్ ట్విస్ట్‌ని కూడా ఉపయోగించింది. ఈ ఫీచర్ ద్వారా వేగాన్ని సౌకర్యంగా నియంత్రించవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడియాలో ఏథర్ విడుదల చేసిన వీడియో ప్రకారం ఒక రేస్ ట్రాక్‌లో ఐసీఈ మోటార్‌సైకిళ్లు, స్కూటర్‌లతో పోటీపడుతున్న ఈవీ స్కూటర్‌ను వీడియోను షేర్ చేసింది. ముఖ్యంగా పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో ఈవీకు సంబంధించిన పవర్‌ట్రెయిన్‌లో మార్పులను సూచిస్తుంది. ముఖ్యంగా స్కూటర్ ఇంటీరియర్ ఫీచర్స్‌లో చాలా మార్పులు వచ్చాయని నిపుణులు చెబుతున్నారు.

యూజర్ల భద్రత కోసం అధునాతన ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌ను కూడా నయా ఏథర్ 450లో అందిస్తున్నారు. దీన్ని బ్రాండ్ స్కిడ్ కంట్రోల్ అని పిలుస్తున్న ప్రస్తుత ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌కి అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్ అని భావిస్తున్నారు. ఏథర్ స్టేక్-6 సాఫ్ట్‌వేర్‌తో ప్యాకేజీలో భాగమైన సాఫ్ట్‌వేర్‌లో కూడా మార్పులు ఉంటాయని నిపుణులు అంచనావ వేస్తున్నారు. అయితే ఇంత అప్‌డేటెడ్ ఫీచర్స్‌తో వస్తున్న ఏథర్ 450 ధర భారీగా పెరగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం, ఏథర్ 450 రూ. 1.15 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరలో అందుబాటులో ఉంది. ఈ స్కూటర్ ప్రస్తుతం 2.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, 3.7 కేడబ్ల్యూ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో ఆకట్టుకుంటుంది.

# పంతూ నువ్వు వేరే లెవెల్ అయ్యా!



సునీల్ గవాస్కర్ మరోసారి రిషబ్ పంత్ పోరాటాన్ని ప్రశంసిస్తూ, భారత బ్యాటర్లకు పాఠాలు నేర్పించే సందేశం ఇచ్చారు. గత మ్యాచ్‌లో పంత్ షాట్ సెలక్షన్‌పై 'స్టుపిడ్' అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన గవాస్కర్, ఈసారి పంత్ పోరాట పటిమను కొనియాడారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ 33 బంతుల్లో 61 పరుగులు చేసి, భారత జట్టుకు విలువైన ఇన్నింగ్స్ అందించాడు.గవాస్కర్ మాట్లాడుతూ, "రిషబ్ పంత్ తన శక్తిని విజయవంతంగా ఉపయోగించి, స్పైసీ పిచ్‌పై తన ఆటను అద్భుతంగా ప్రదర్శించాడు. అతని షాట్‌లు వికెట్ల ముందు సాగాయి, ఎక్కడా ఆవేశంతో నిర్ణయాలు తీసుకోలేదు. మిగతా బ్యాటర్లు తమ సహజ ఆటను విడిచిపెట్టడం వల్ల విఫలమయ్యారు," అని వ్యాఖ్యానించారు.భారత బ్యాటర్లు వారి ఆటతీరును మార్చుకోవాల్సిన అవసరాన్ని గవాస్కర్ హైలైట్ చేశారు. పంత్ ప్రదర్శన టెస్టు ఫార్మాట్‌లో ఆటను ఎలా సమర్థంగా ప్రదర్శించాలో ఒక పాఠం అని, మిగతా బ్యాటర్లు తమ సహజ ఆటలో నమ్మకం ఉంచి, ధైర్యంగా ఆడాలని గవాస్కర్ సూచించారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu, "Mail I'd: telanganamuchatlu@gmail.com.